# మగ వీర { బాత్ రూమ్ భైరవ }

ఈ సినిమా లో పాత్రలు కేవలం కల్పితమే ఎవ్వరిని ఉద్దేశిం చినవి కావు.

Naik's Funny Creations

హీరో:- బాత్ రూమ్ భైరవ {(Bath)రూమ్ చరణ్ తేజ}

హీరోయిన్:- లైజాల్ {Lizol}(కాజల్ )
నిర్మాత :- ***అ(సొ)ల్లు అరవింద్***
కథ, స్క్రీన్ ప్లే, సంగీతం, మాటలు, పాటలు ,దర్శకత్వం :- నాగ మౌళి (అలియాస్ *నాగరాజు నాయక్ )

స్టోరి :-

ఇది క్రీస్తు పూర్వం 4000 నాటి కథ

ఆకాశంలో ఉరుములు, మెరుపులు, కెమెరా మెల్లగా హీరో ని చూపిస్తుంది.
హీరో ఎడమచేతిలో బక్కెట్ ,బక్కెట్ నిండా ఎరుపు రంగులో ఉన్న ద్రవం .
కుడి చేతిలో పొడవైన కర్ర, కర్రకు చివర చీపురు కట్ట . హీరోకి ఎదురుగా భయంకరంగా కంపుకొట్టే బాత్ రూమ్. అంటే హీరో బాత్ రూమ్స్ కడుతాడన్న మాట. తన పక్కనే వంకర ముక్కుతో, మెల్ల కల్లతో హీరోయిన్ యువరాణి లైజాల్ బింద చిన్న చీపురుతో తను కూడా కడగడానికి ప్రయత్నిస్తుంది. తనకు హీరో ఎలా కడగాలో నేర్పిస్తుంటాడు. అంతలోనే విలన్ హార్ పిక్(Harrpick )బిల్ల వస్తాడు. వారి మధ్య సంభాషణ

విలన్ :- ఒకే ఒక్క సారిగా బాత్ రూమ్ కడిగెయ్యాలని ఉంది. కాని రుద్ది రుద్ది కడిగితేనేదాని మజా తెలుస్తుంది.

హీరో :- నా బాధ్యత ప్రకారం దేన్నైనా ముందు ఎదుర్కొనాల్సింది నేనే.(అని చెప్పి బాత్ రూమ్ కడిగేస్తాడు)

విలన్ :- దేన్నైనా ముందు ఎదుర్కొనేది నువ్వే, కాని నా మేన కోడలు యువరాని లైజాల్ బింద నాది, నాకు దక్కని ఇంకెవ్వరికి దక్కకూడదు. నిన్ను చంపైనా సరే తనను నా రాణిగా చేసుకుంటా.

హీరో :-అది నీ తరం కాని పని, నేను నీ కంటే బహు పరాక్రమ వంతున్ని, ఎన్ని బాత్ రూమ్స్ నైనా చెమట కార కుండా కడిగేసే సత్తా ఉన్న వాన్ని నాకే దక్కుతుంది.

విలన్ :- మనిద్దరిలో ఎవడు మగాడో, ఎవడు యువరాణి వారికి సరియైన వరుడో తేలాలంటే యువరాణి వారికి స్వయం వరం నిశ్చయించాల్సిందే.

హీరోయిన్ :- కాని ఒక్క షరతు ఓడిన వారికి రాజ్య బహిష్కరణ తప్పదు.

స్వయంవరం :-

(స్వయంవరం ఏమనగా యువరాణి వారి మేని ముసుగును (చున్ని) ని ఏడు గాడిదల రథానికి కట్టి రథాన్ని ముందుగా ఊరిచివరి చెరువు వద్దకు పంపుతారు. పిదప వారిద్దరి కి చెరో గాడిదను ఇస్తా రు. చెరువు వద్దకు వెళ్లి యువరాణి వారి మేని ముసుగును (చున్ని) ని శుభ్రంగా ఉతికి ఎవరైతే వారి గాడిదపై స్వారి చేస్తు ముందుగా రాజ్యానికి వస్తారొ వారే స్వయంవరానికి విజేత మరియు యువరాణికి కాబోయే భర్త)

స్వయంవరం ప్రారంభమయింది

పోటీ దారులను ప్రకటిస్తున్నా రు.
ప్రథమ పోటి దారుడు యువరాణి వారికి స్వయాన మేన మామ హార్ పిక్ (Harrpick) బిల్ల.
ద్వితీయ పోటిదారుడు డొమెక్స్(Domex) వంశ యొధుడు, వంద బాత్ రూమ్స్ సైతం కడిగే ధీరుడు, బాత్ రూమ్ భైరవ.

(ఈ విధంగా ప్రకటిస్తున్నప్పుడు అద్భుతమైన Back Ground Music)
(రాజ్యమంతా సుడి గాలులతో నిండి పోతుంది, ఆ సుడిగాలుల దుమ్ము లోంచి మాసిన తలతో, చిరిగిన పంచె తో హీరో గాడిద పై ప్రత్యక్ష్యమవుతాడు.)

పోటి ప్రారంభమైంది.
హీరో తన గాడిదపై శరవేగంతో దూసుకుపోతున్నా డు.
తన వెనక విలన్ తనను దొంగ దెబ్బ తీయడానికి కొంత మందిని సిద్ధంగా ఉంచుతాడు.

హీరో తనను చంపడానికి వస్తున్న వారిని అడ్డుకునేందుకు గాడిద పై నుంచి దిగి కర్ర అందుకుంటాడు. వారిని కొట్టేందుకు కర్రపైకెత్తుతాడు. అప్పుడు తన చంక నుంచి వచ్చే భయంకరమైన దుర్గంధాన్ని తాలలేక ఒక్కొక్క రు మూర్చపోయి కుప్పకూలిపోతారు. ఇంతకు వాళ్లెందుకలా పడిపోతారో హీరో కు అంతు పట్టదు. తనకు భయపడి పడి చనిపోయారేమోనని భావిస్తాడు.

ఆలోపులోనె విలన్ చెరువుకు చేరుకొని చున్నీ ని వుతికే పనిలో నిమగ్న మవుతాడు. ఉతకడం పూర్తి కాగానే అక్కడికి హీరో చేరుకొంటాడు. హీరోని విలన్ ఒక్కచేత్తో ఎత్తి చెరువులో పడవేసి, తన గాడిద పై రాజ్యానికి బయలు దేరుతాడు.

ఆసమయంలో హీరో భయంతో కేకలేస్తుంటాడు అప్పుడు తన గాడిద అత్నన్ని కాపాదేందుకు నీటిలోకి దూకి హీరో వద్దకు వెళుతుంది. హీరో గాడిద తోక పట్టుకొని ఒడ్డు కు చేరుకుంటాడు. అప్పటికే చాలా నీరు తాగడంతో స్పృహ కోల్పోతాడు. అప్పుడు గాడిద తన తలతో అతని పొట్టపైకి నొక్కి నోటిద్వారా శ్వాస ను ఇస్తుంది. అప్పుడు హీరో శక్తి వంతుడై లేచి. స్వారి ప్రారంభిస్తాడు. అమిత వేగంతో దూసుకు వెళ్లి ఒక్క ఉదుటున విలన్ చేతిలోని చున్నీ ని లాక్కొని అతన్ని అధిగమించి రాజ్యాన్ని ముందుగా చేరుకుంటాడు.

తను గెలిచిన సందర్భంగా విజయోత్సవాలలో భాగంగా ఈ పాట.

*ధీర ధీర ధీర కంపాగలేదురా
కడగరార శూర ఫినాయిల్ అందుకోదొరా.
నీ దేహ కంపు మా డ నాకు రాదునిద్దురా
నియమాలు వీడి దేహ శుద్ధి చేసుకోర ఏకవీర ||ధీర||

బాత్ రూమ్ నే కడగగా ఛాకచక్యము నీదేరా
శుభ్రతలో కొద్దిగా చూపరా.
అనుమతితో చేస్తున్న దేహ శుభ్రత నాదేగా, అధిపతినై అది కాస్త చూసేదా.
నోటికైన, వంటికైన కంపు ఒకటేరా
శత జన్మలైన ఆగిపోని కంపు చూసి నింగిలోని తార నను చేరుకుందిలా
వంటిలోన గబ్బు వెదజల్లుతోందిరా ||ధీర||

పాట అయి పోయింది

Dettol ఖాన్ భారత దేశమంతటా బాత్ రూమ్స్ అన్నింటిని ఆక్రమించుకుంటున్నాడు. ఇప్పుడు వీరి రాజ్యం పై దండయాత్రకు సిద్ధంగా ఉన్నాడు. రాజద్రోహి హార్ పిక్ బిల్లా Dettol ఖాన్ తో చేతులు కలిపాడు.

Dettol ఖాన్ దూరదర్శిని తో బాత్ రూమ్స్ ని దూరం నుండి చుస్తున్నాడు

Dettol ఖాన్ :- ఆహా ఏమి ఆ బాత్ రూమ్స్, ఏమి ఆ వైభవం
వారం లోపులో మన చీపుర్లు ఆ బాత్ రూమ్స్ కడగాల్సిందే.

సేనాని :- అక్కడ బాత్ రూమ్స్ కడిగేది ఎవరను కున్నారు,
డొమెక్స్ వంశ యోధుడు, బాత్ రూమ్స్ ని చండాడు ధీరుడు, ముక్కుపగిలె కంపును కూడా లెక్కచెయ్యని శూరుడు, సంవత్సరానికొక్క సారి కుడా స్నానం చేయని పురుషోత్తముడు బాత్ రూమ్ భైరవ .
వారు తర తరాలుగా డొమెక్స్ నే నమ్ముతున్నారు, ఆ వంశంలో ఏ ఒక్కడు 100 బాత్ రూమ్స్ ఒక్కసారే కడగకుండా చావలేదు.

Dettol ఖాన్ :- అయితే వాని పని తనం మేము వీక్షింప వలసిందే

(అని Dettol ఖాన్ హీరో వద్దకు వస్తాడు అప్పుడు)

Dettol ఖాన్ :- రేయ్! భైరవ యువరాణి ని వీడికప్పగిస్తానని మాటిచ్చాను, మర్యాదగా దాన్ని వీడి ఒడిలోపెట్టి నా కాళ్లకు సలామ్ కొట్టి పో నిన్ను ప్రాణాలతో వదిలేస్తా.
హీరో:- నేనూ నీకు మాటిస్తున్నాను Dettol ఖాన్ ఆ రాజ ద్రోహి ని నాకప్పగించు నిన్ను నీసైన్యాన్ని ప్రాణాలతో వదిలేస్తా

Dettol ఖాన్ :- నీ వంటిలో ఏమాత్రం దమ్మున్నా నీ కళ్లల్లో ఏమాత్రం రోషమున్నా 100 బాత్ రూమ్స్ కడుగు అప్పుడు ఈరాజ్యాన్ని ఈరాణిని వదిలి వెళ్లిపోతా
హీరో:- కంపు కొట్టే బాత్ రూమ్స్ కలెక్ట్ చేసుకొని మరి ఇప్పించు Dettol ఖాన్
Dettol ఖాన్ :-వాటిని చూస్తేనే నువ్వు సగం చస్తావురా!
హీరో:-లెక్క ఎక్కువైనా పర్లేదు తక్కువ కాకుండా చుసుకో Dettol ఖాన్
Dettol ఖాన్ :-వాటిలో ఏ ఒక్కటి వదిలేసినా నువ్వు ఓడినట్లేరా
హీరో:-ఒక్కొక్కటి కాదు Dettol ఖాన్ 100 బాత్ రూమ్స్ ఒక్కసారే ఇప్పించు ,

(తనకు 100 బాత్ రూమ్స్ ఇస్తారు వాటిని కడుగుతుంటాడు, తను కడుగుతుంటే Dettol ఖాన్ లెక్కపెడుతుంతాడు. )

1.....2.....3...........9..........17......................................32...................................................56............................................ ........78...............................83...............................95.....96....97....98....99.....

ఇంతలో వీడెక్కడ వంద పుర్తి చేస్తాడోనన్న భయంతో విలన్ హీరోయిన్ ని కత్తితో పొడిచేస్తాడు

అది చూసిన హీరో చేతులు కడుక్కోకుండానే విలన్ దగ్గరకు వస్తుంటే విలన్ వాసన భరించలేక వెనక్కి వెనక్కి వెళ్తాడు. అలా సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయి చస్తాడు.

హీరోయిన్ సెప్టిక్ ట్యాంక్ పక్కనే పడిపోయి వుంటుంది
తర్వాత హీరో హీరోయిన్ దగ్గరకు వెళ్తాడు
హీరోయిన్ హీరో చేతిలో చేయి వేసి ఈజన్మలో ఎలాగు కలిసి బ్రతక లేదు వచ్చే జన్మలోనన్న మన ప్రేమను జయిద్దాం అంటుంది. దానికి బదులుగా హీరో ఈవిధంగా అంటాడు "ఆగు యువరాణి ఇంకొక బాత్ రూమ్ మిగిలి పోయింది. దాన్ని కూడా కడిగేసి వస్తా! "

తర్వాత హీరో హీరోయిన్ ఇద్దరు సెప్టిక్ ట్యాంక్ లో పడిపోతారు.

అప్పుడు Dettol ఖాన్ సెప్టిక్ ట్యాంక్ దగ్గరకు వచ్చి ఈ విధంగా అంటాడు.

"భలా రా భైరవ భలా
కంపుకొట్టే ఈ సెప్టిక్ ట్యాంక్ నిన్ను మింగేసిందని విర్ర వీగు తుందిరా, కాని ఎదో ఒక రోజు నువ్వు మిగిలిన ఆ వందో బాత్ రూమ్ కడగడానికి ఓడిపోయిన నీ ప్రేమను గెలిపించుకోటానికి ఈ సెప్టిక్ ట్యాంక్ బద్దలు కొట్టుకొని మళ్లీ పుడతావురా భైరవా !"

(అనిచెప్పి సెప్టిక్ ట్యాంక్ పై మూత కప్పేస్తాడు. )

||||||10 నిమిషాలలో 21 వ శతాబ్దానికి |||||

21 వ శతాబ్దం :-

హీరో, హీరోయిన్లు మళ్లీ పుడతారు.

హీరో 10 వ తరగతిలో 560 మార్కులు సాధించి college లో Admission సాధిస్తాడు.
ఒక రోజు సాయంత్రం హీరో Snacks కు వెళ తాడు . అక్కడ Biscuits తీస్కుంటుంటె హీరోయిన్ చేయ్ తగులుతుంది. అప్పుడు హీరో కి ఏదో తెలియని అనుభూతి కలుగుతుంది మరియు తన్మయుడై తూగిపోతుంటాడు .

అప్పుడు మధురమైన Background Music

ఆ................................ అ.........ఆ.......... అ.............. (ధీర ధీర పాటయొక్క ట్యూన్)

తర్వాత తేరుకోని బాహ్య ప్రపంచానికి వచ్చి Tea కోసం వెళతాడు. Tea లో పంచదార సరిపోలేదని హీరోయిన్ దగ్గరకు వెళ్లి పంచదార అడుగుతాడు.
అప్పుడు ఈ పాటను ఉహించుకుంటాడు.

పంచదార వేయ్ వే బొమ్మ వెయ్యలేననకే గుమ్మా
మెల్ల కల్ల కొమ్మా కొమ్మా పంచదార లేదనకమ్మా
సుగర్ నే వాడొద్దంటే సాల్టు నువ్వేస్తానంటే ఏం తాగలమ్మా
నే సుగరు కోసమే వచ్చా నే గుమ్మా
అదిలేదని చెప్తే వృథా ఈ జన్మ ||పంచదార||

అలా ఊహించుకుంటు వెళ్తూ దారిలో విలన్ ని తగులుతాడు. అప్పుడు వేడి వేడి Tea విలన్ వంటి మీద పడుతుంది. విలన్ హీరోని కుక్కను కొట్టినట్లు కొడతాడు. అది చూసి హీరోయిన్ కన్నీరు కారుస్తుంది.
అప్పుడు హీరోకి తెలుస్తుంది ఆ అమ్మాయి తనను ప్రేమిస్తుందని.

ఇక ఆరోజు నుంచి హీరో విచ్చల విడిగా తినడం మొదలుపెడతాడు. హీరోయిన్ వడ్డిస్తుందని అన్నం అరవై సార్లు, పప్పు పదిహేను సార్లు, సాంబార్ యాభై సార్లు వేయించుకుంటాడు.
తన ప్రియుడు బాగాతింటున్నందుకు సంతోషంతో హీరోయిన్ ఈ పాట పాడుతుంది.

*నా కోసం నువ్వు పప్పు తింటుంటె బాగుంది.
నాకోసం నువ్వు సాంబార్ తాగుతుంటె బాగుంది.
నాకోసం నువ్వు గుడ్లు మింగెయడం బాగుంది
నే కనబడక ప్లేటు నాకెయడం బాగుంది.
పిచ్చిపిచ్చి పిచ్చిపిచ్చి పిచ్చిపిచ్చి పిచ్చిపిచ్చిగ్గా
నచ్చి నచ్చి నచ్చినచ్చినచ్చినచ్చి నచ్చావోయ్!
పిచ్చిపిచ్చి పిచ్చిపిచ్చి పిచ్చిపిచ్చి పిచ్చిపిచ్చిగ్గా నచ్చావోయ్!

అలా పాడుతూ విలన్ కంట పడుతుంది. విలన్ కి విషయం అర్ధమయ్యి ఘోరా దగ్గరకు వెళ్లి తన గత జన్మ గురించి తెలుసుకుంటాడు.

తర్వాత విలన్ హీరో ని చంపేద్దామని బయలు దేరి వస్తాడు. తననుంచి ఎలాగైనా తప్పించుకోవాలని హీరో పారి పోతుంటాడు. దారిలో కాలు జారి డ్రైనేజీలో పడిపోతాడు. ఇక హీరో కి ఆ వాసన తగల గానే గత జన్మంతా గుర్తుకొస్తుంది.
ఇంతలో డ్రైనేజీ శుభ్రపరిచే సాల్మన్ వచ్చి హీరో ని బయటకు తీస్తాడు.
హీరో తన జన్మ జన్మల ప్రేయసిని ఎలాగైనా దక్కించు కోవాలని ధృఢ నిశ్చయంతో ముందుకు కదులుతాడు.
హీరో హీరోయిన్ ని తను గత జన్మలో కడిగిన బాత్ రూమ్స్ దగ్గరకు తీసుకు వెళ్లి
తనకు గత జన్మ గుర్తు చేయాలని చూస్తాడు. కాని హీరోయిన్ కి ఏమి గుర్తు రాదు.

హీరో శత విధాలుగా ప్రయత్నించి ఈ విధంగా అంటాడు "అదిగో మనిద్దరం దూకిన సెప్టిక్ ట్యాంక్ కావాలంటే చూడు ఇప్పటికే అదే కంపు. ఇదిగో నేను వదిలేసిన 100వ బాత్ రూమ్, ఆగు దాన్ని ఇప్పుడే కడిగేస్తా."(అని దాన్ని కడుగుతుంటాడు).

అంతలోకి అక్కడికి విలన్ చేరుకుంటాడు. హీరోని నరకడానికి కత్తితో పరిగెత్తుకుంటూ వస్తాడు. హీరో విలన్ ని చంపడానికి తన చీపురుతో వచ్చి విలన్ని ఒక్క నెట్టు నెడతాడు. ఆ దెబ్బకు విలన్ ఒక్క సారిగా పెద్ద శబ్దం తో మరలా అదే సెప్టిక్ ట్యాంక్ లో పడతాడు. ఆ ధాటికి హీరోయిన్ కి గతమంతా గుర్తు కు వచ్చి హీరోని భైరవ అని పిలుస్తుంది.

Ending Song

అనగనగనగా రాజు కు పుట్టిన కొడుకులు తెచ్చిన చేపల బుట్టలో ఒకటే ఎందుకు ఎండలేదురా
ఆ.. ఒకటే ఎందుకు ఎండలేదురా? అది ఎండే లోగా చెమటొచ్చింది
రా ఆ చెమట ల్లోనా కంపొచ్చిందిరా..!
వీరా... వీరా..
కంపును మెచ్చిన మగవీర
కంపును తెచ్చిన మగవీర
జనమెగ బడి తన్నిన మగ వీర
మగ మగ మగవీర

** This is A Naga Mouli's Movie **

///\\/// THE END ///\\///